క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

మిర్యాలగూడ టౌన్ : పట్టణ పరిసర గ్రామాల్లోని ప్రయాణికులు సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు సమస్యలు తెలిపేందుకు నేడు (శనివారం) ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు తెలిపేందుకు 9959226308ను సంప్రదించాలని కోరారు.

ఈశ్వరీబాయికి ఘన నివాళి



మాట్లాడుతున్న సైనిక్ దళ్ నాయకులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈశ్వరీబాయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈశ్వరీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏకుల సురేష్ మాట్లాడుతూ.. ఈశ్వరీబాయి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఏకుల అంబేడ్కర్, గోవర్ధన్, అంబికా శ్రీను, రాములు, అనిల్ పాల్గొన్నారు.

డిండి ఎస్ఐగా సైదులు బాధ్యతల స్వీకరణ



దేరంగుల సైదులు

డిండి : మండల నూతన ఎస్ఐగా దేరంగుల సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన ఎస్.సురేష్ నల్లగొండ వీఆర్‌కు ఆటాచ్ కావడంతో నల్లగొండ ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్)లో విధులు నిర్వహిస్తున్న సైదులు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు.

క్రికెట్ కిట్లు అందజేత



క్రీడాకారులతో ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

హాలియా : పట్టణంలో కేసీయూత్ ఆధ్వర్యంలో ఎన్‌సీఎం (నల్లగొండ చంద్రయ్య, మంగమ్మ) ఫౌండేషన్ చైర్మన్, డీఈఈ నల్లగొండ ఆంజనేయులు శుక్రవారం స్థానిక క్రీడాకారులకు ఉచితంగా క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు ఉచితంగా కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్, కేసీ యూత్ అధ్యక్షుడు బండి కిరణ్, లోకసాని పాండు, శివ, సాయి, భాను, రాజేష్, అనిల్, శ్రీను, కోటి తదితరులు ఉన్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా శైలజ



పున్న శైలజ

దేవరకొండ : జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన పున్న శైలజ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ తనకు నియామకపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. చేనేత కార్మికుల పరిరక్షణకు, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు.

గురుకులానికి గుర్తింపు తీసుకురావడం హర్షణీయం

మిర్యాలగూడటౌన్ : మంచిర్యాల జిల్లా శ్రీరంగపూర్ గ్రామంలో తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 41వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ తెలంగాణ జట్టుకు రాజేష్ ఎంపికై జాతీయ స్థాయిలో ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావడం హర్షణీయమని పాఠశాల ప్రిన్సిపల్ రవీంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాల, కళాశాలలో వ్యాయమ ఉపాధ్యాయుడు గురువయ్యతో కలిసి ఉపాధ్యాయులు రాజేష్‌ను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. అభినందించిన వారిలో వ్యాయామ ఉపాధ్యాయుడు గురువయ్య, పీడీ లక్ష్మణ్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాములు, సృజన్, హౌజ్‌మాస్టర్ శేఖర్, చైతన్య, హెల్త్ సూపర్‌వైజర్ భిక్షం, కోటేష్, శ్రీనివాస్, నర్సింహ, రామలక్ష్మి, జానకమ్మ, శంకర్‌నాయక్, ప్రావిణ్య, నాగునాయక్, రవి, పుల్లయ్య తదితరులున్నారు.



రాజేష్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్రప్రసాద్

నిలిచిన ఫీడర్‌చానల్ పనులు

- అర్ధాంతరంగా వదిలేసిన కాంట్రాక్టర్
- దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న రైతులు
- కాల్వ పూర్తయితే పెరగనున్న సాగు



పోచంపల్లిలో అసంపూర్తిగా నిలిచిన ఫీడర్‌చానల్ పనులు

గుర్రంపోడు : చిన్న నీటి వనరులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుంది. అందులో భాగంగా పలు గ్రామాలకు ప్రయోజనం కల్గించే ఫీడర్‌చానల్ తవ్వకాలకు నిధులు మంజూరు చేసింది. కాని కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో అర్ధాంతరంగా నిలిపివేయడంతో ఆ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఈ పనులపై ఇప్పటి వరకు పట్టించుకునేవారే కరువయ్యారు. మండలంలోని పోచంపల్లి గ్రామ చెరువులోకి నీరు వచ్చేలా చేపట్టిన ఫీడర్ చానల్ పనులు దశాబ్దకాలంగా నిలిచాయి. గతంలో జిల్లాలోనే అత్యధిక విస్తీర్ణంలో పండ్లతోటలు ఉన్న గ్రామంగా గుర్తింపు ఉండి కరువులో తోటలు ఎండిపోయి తీవ్ర కరువు ప్రభావిత గ్రామంగా ఉన్న పోచంపల్లి గ్రామానికి శాశ్వత కరువు నివారణకు ఈ ఫీడర్‌చానల్ ఒక్కటే పరిష్కారమార్గమని భావించారు. కాని పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేయడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

నిలిచిన పనులు..

వర్షాకాలంలో జీవనదిలా పారే శాలేటి వాగుపై పోచంపల్లి గ్రామం ఎగువన నర్సింహులుగూడెం వద్ద వాగుపై చెక్‌డ్యాంను నిర్మించి ఫీడర్‌చానల్ ద్వారా చెరువుల్లోకి వాగు నీటిని మళ్లించాలని 2012లో రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయి. పోచంపల్లితో పాటు వట్టికోడు, కస్తాల చెరువులను నింపడం ద్వారా పరిసర గ్రామాల్లోనూ శాశ్వత నీటి వనరులు ఉండేటట్లు ఆలోచనచేశారు. కాని కాల్వ పనుల్లో భాగంగా భూసేకరణ జరగకపోవడంలో వారికి నష్టపరిహారం రాకపోవడంతో కాంట్రాక్టర్ అతికష్టం మీద ఎనిమిది కిలోమీటర్ల ఫీడర్‌చానల్‌ను తవ్వి మధ్యలో బిల్లులు విడుదల కాకపోవడంతో బ్రిడ్జి నిర్మాణాలను వదిలేశాడు. మధ్యలో రైతులు భూసేకరణ విషయమై అభ్యంతరం తెల్పిన చోట్ల కాల్వ తవ్వకం జరగలేదు. దీంతో ఏడాదిలోనే కాంట్రాక్టర్ ఇటు భూ నష్టపరిహారం రాక, బిల్లులు మంజూరుకాకపోవడంతో పనిని మధ్యలోనే నిలిపివేశారు. దీంతో ఇంతవరకు ఆ పనులకు మళ్లీ అతీగతీ లేదు. చెక్‌డ్యాం నిర్మాణం ప్రారంభం కాలేదు.

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం..

అర్ధాంతరంగా నిలిచిన ఫీడర్‌చానల్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో అధికారుల నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో మిషన్ కాకతీయ పనులను పర్యవేక్షిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులకు గ్రామస్తులు పలుమార్లు విన్నవించుకున్నా ఏ పథకం కింద మంజూరు చేశారో తమకు తెలియదనే సమాధానమే వచ్చింది. ఫీడర్‌చానల్‌ను పూర్తి చేయించాలని గతంలో గ్రామ పంచాయతీ శంకుస్థాపనకు వచ్చిన కలెక్టర్‌కు ప్రజాతినిధులు వినతిపత్రం అందజేశారు. కాని ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన గుర్రంపోడు లిఫ్ట్ స్కీంతో ఈ కాల్వ పూర్తి చేయడాన్ని అధికారులు పూర్తిగా అటకెక్కించారు. లిఫ్ట్ స్కీం అడుగు ముందుకు పడలేదు. తక్షణమే నిధులు కేటాయించి టెండర్ పిలిచి మిగిలిన పనులు పూర్తి చేయాలి. లిఫ్ట్ స్కీంతో పాటు కాల్వ నిర్మాణం పూర్తయితేనే ఎక్కువ విస్తీర్ణం ఆయకట్టు పరిధిలోకి వస్తుంది.

– గుత్తా తిరుమల్‌రెడ్డి, సర్పంచ్ పోచంపల్లి

గతంలోనే ప్రతిపాదనలు పంపాం



ఫీడర్‌చానల్ పనులు పూర్తి చేసేందుకు గతంలోనే అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం. ఇటీవల ఏఎమ్మార్పీ విభాగంలోకి చిన్ననీటి వనరులను విలీనం చేసినందున కాల్వకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు.

– శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ

దళితులను ధనికులుగా చేయాలనేదే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ : వేములపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి: తెలంగాణ దళితులందరినీ ధనికులుగా చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో దళిత బంధు పథకం కింద మంజూరైన టెంట్‌హౌజ్ యూనిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలో దళిత బంధు పథకం 20మంది లబ్ధిదారులకు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, మాజీ ఎంపీపీ కూరకుల మంగమ్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్, మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్త మల్రెడ్డి, ఎంపీటీసీ పేర్ల లింగయ్య, గ్రామ అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

దళితుల పక్షపాతి సీఎం కేసీఆర్

మిర్యాలగూడ : రాష్ట్రంలో దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తూ దళితుల పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు దళితబంధు ద్వారా మంజూరైన ఏడు యూనిట్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దళితుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. దళితులు ప్రభుత్వం అందించే యూనిట్లను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, ఎంపీపీ నందినిరవితేజ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పడిగపాటి కోటిరెడ్డి, ఎంపీటీసీలు బాల లక్ష్మీసత్యనారాయణ, సోము సైదిరెడ్డి, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

మిర్యాలగూడ : రాష్ట్రంలోని దళితుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలానికి చెందిన 26మంది దళితులకు దళితబంధు పథకం కింద మంజూరైన యూనిట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో దళితులు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, నాయకులు కట్టా మల్లేష్, పుట్టల భాస్కర్, జాన్సన్, పాల్, గిరి, కృపయ్య, సందీప్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం



త్రిపురారం : సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రవికుమార్ నాయక్

త్రిపురారం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రవికుమార్, నల్లగొండ పార్లమెంటరీ కన్వీనర్ బండారు ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని బెజ్జికల్‌లో ప్రజా గోస – బీజేపీ భరోసా కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పార్టీ తగిన సమయంలో గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కిలారి సైదులు, బూత్ అధ్యక్షుడు మెరుగు భిక్షపతి, పులి రాంబాబు, లోకేష్‌నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణాకాలనీ, సంతోష్‌నగర్, కుండలబజారులలో జరిగిన శక్తి కేంద్రాల కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వార్డుల్లో పార్టీ బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజా ఉద్యమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి చిలుకూరి శ్యాం, కొండేటి శేఖర్, లక్ష్మణ్‌సింగ్, వేణు, అబి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎం.బాలాజీ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో గల జెడ్పీ పాఠశాలలో పదోతరగతి 150మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్‌తో పాటు ప్రశ్నపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా తయారు చేస్తుందని, అదే విధంగా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, ఎలకపల్లి మహేష్, సమ్మిడి నవీన్‌రెడ్డి, హెచ్ఎం బండా వెంకట్‌రెడ్డి, సైదాచారి, వెంకటేశ్వర్లు, సైదులు, రహీం, శ్రీవాణి, కోటానాయక్, శ్రీనివాస్, సుమతి పాల్గొన్నారు.

వీధికుక్కల నియంత్రణకు కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బక్కయ్య

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని వీధికుక్కల నియంత్రణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మెప్మా జిల్లా కో ఆర్డినేటర్ కె.శివాజీనాయక్, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ పోతేపాక బక్కయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివానీ స్కూల్‌లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 'వీధికుక్కలను నియంత్రిద్దాం– పసిపిల్లలను కాపాడుకుందాం' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డుపై నడిచేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మాంసం వ్యర్థాలను రోడ్లపై పడవేస్తే దుకాణదారులకు జరిమానా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా సీఓలు శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

నల్లబ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

మిర్యాలగూడ అర్బన్ : వేతన సవరణలో జాప్యంపై విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం పట్టణంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్సీ జేసీ డివిజన్ నాయకులు డీఏ.వెంకటేశ్వర్లు, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు మారం శ్రీనివాస్ మాట్లాడారు. వేతన సవరణ ఒప్పందం ప్రకారం 2022లో చేయాల్సి ఉన్నా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. దీంతో జేఏసీ ఆధ్వర్యంలో నేటినుంచి ఈనెల 28 వరకు దశలవారీగా నిరసనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో 1104 యూనియన్ నాయకులు కాతోజు సోమాచారి, ఏడీఈ పి.వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, ఏఈఈలు కిషన్‌లాల్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సీతారామరావు, కృష్ణారెడ్డి, రాంచందర్, మనోహర్, సురేష్, ఝూన్సీ, వెంకన్న, భార్గవి, తదితరులున్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మిర్యాలగూడ : వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు



పెద్దవూర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : పట్టణంలోని వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వంగాల నిరంజన్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఉమాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పెద్దవూర కాంప్లెక్స్ హెచ్ఎం కె.శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం కుంభం పార్వతి, ఉపాధ్యాయులు వెంకటరమణ, బ్యూల, నరేందర్, చంద్రమౌళి, రాములు విద్యార్థులు పాల్గొన్నారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూలనకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ : కళ్లద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే



డిండి : ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తదితరులు

దేవరకొండ : సంపూర్ణ అంధత్వ నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హనుమంతు వెంకటేష్ గౌడ్, రాహత్‌అలీ, శిరందాసు కష్ణయ్య, రాజినేని వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటయ్య, నాగార్జున్‌రెడ్డి, పేర్వాల జంగారెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో చింతపల్లి సుభాష్, రాహత్‌అలీ, శిరందాసు కృష్ణయ్య, జయప్రకాశ్, తౌఫిక్, నర్సింహ, లింగయ్య, చంద్రమౌళీ, ఐజాక్, యూసుఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలో కొనసాగుతున్న మల్లన్న జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుంభం శ్రీశైలం, బూర్గు రవికుమార్, అక్రంయాదవ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

డిండి : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసరినెమలిపూర్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన పద్మావతి శ్రీనువాసుల కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కందుకూర్ గ్రామా వివేకనంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన సీసీరోడ్డు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతాజనార్దన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ నరసింహరావు, ఎంపీటీసీ శ్రీదేవి ప్రశాంత్‌రావు, పీఏసీఎస్ చెర్మన్‌లు నాగార్జున్‌రెడ్డి, మండల కో ఆప్షన్‌మెంబర్ జహంగీర్, శ్రీనివాసారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యుడు నరేందర్‌రెడ్డి, బాలయ్య, కొండల్‌రెడ్డి, మాధవరెడ్డి, నరేష్, సంజీవ, సూరి తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



పెద్దవూర : సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన నాయకులు

మిర్యాలగూడ టౌన్ : గిరిజన వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులతోనే ప్రీతి మత్తు ఇంజక్షను తీసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు గుగులోతు గోపినాయక్, మక్లానాయక్, కిషన్‌నాయక్, భాస్కర్‌నాయక్, కోట్యానాయక్, జామ్లానాయక్, సైదానాయక్, కోట్యానాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మెడికల్ విద్యార్థి ధరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారణమైన నిందితుడు మహ్మద్ సైఫ్‌ను వెంటనే ఉరితీయాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాగేశ్వర్‌రావు, రవి నాయక్, శ్రీనివాస్‌నాయక్, నాగనాయక్, వాలా నాయక్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి



అవగాహన సదస్సులో పాల్గొన్న రుషికేశ్వర్‌రాజు

మిర్యాలగూడ అర్బన్ : సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భిక్షమయ్య అన్నారు. శుక్రవారం కళాశాలలో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పౌరులకు ప్రభుత్వ సమాచారం అందించేందుకు వీలుగా 2005లో ఈ చట్టానికి చట్టబద్ధత కల్పించిదన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ రుషికేశ్వర్‌రాజు విద్యార్థులకు ఆ చట్టంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో అకాడమి కోకన్వీనర్ టి.వెంకటరమణ, రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో శుక్రవారం ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలపై విద్యార్థులకు జిల్లా జూనియర్ సహాయకుడు రంగరాజు శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. 5వ తరగతి నుంచి 8వ తరగతి చదివే బాలురకు ఏడాదికి రూ.1000, బాలికలకు రూ.1500, 9వ, 10వ తరగతి విద్యార్థులకు రూ.3వేల ఉపకార వేతనాలు అందనుందని తెలిపారు. విద్యార్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో telanganaepass.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం చేరుపల్లి శ్రీనివాసులు, కొర్ర లోక్‌నాయక్, దేవకుమార్, లింగారెడ్డి, సైదానాయక్, నర్సింహ, సీతారాం, నాగరాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను కించపరచొద్దు

మిర్యాలగూడ టౌన్ : కుల వృత్తులను కించపరిచేలా ఎవరు మాట్లాడవద్దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే చాకలి, మంగళి పనికూడా నేనే చేయాలా అనడం కుల వృత్తులను కించపరచడమేనని అన్నారు. ఈ విషయంపై ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కులవృత్తిని కించపరచడం సరికాదు

పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో జరిగిన దళిత బంధు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కులవృత్తుల వారిని కించపరిచే విధంగా మాట్లాడటం సరైంది కాదని నాయీబ్రహ్మణ సేవా సంఘం పట్టణ నాయకులు అన్నారు. శుక్రవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. చాకలి, మంగళి వారు చేసే పనులను నేను చేయాలా అని అనడం బాధాకరంగా ఉందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు నర్సింహ, నాగభూషణం, రవి, కళ్యాణ్, సతీష్, నర్సింహ, యాదగిరి, సైదులు, లక్ష్మణ్, వెంకన్న, విష్ణు, చిన్నసైదులు తదితరులున్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు

నిడమనూరు : మండలంలోని ముకుందాపురంలో నేటి నుంచి (శనివారం) 27వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠ, శివాలయ శంకుస్థాపన, శ్రీసీతాలాదుర పరమేశ్వరి, ముత్యాలమ్మ ఆలయాల నిర్మాణం, విగ్రహాల ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు.

నోట్ పుస్తకాలు అందజేత

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని మొల్కపట్నం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం బంజారా మహిళా ఎన్‌జీఓ డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సరస్వతి, ఈసీ గోపాల్, సుజాత ఉన్నారు.

సీసీకెమెరాలతో పూర్తి భద్రత

మిర్యాలగూడ అర్బన్ : ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో పూర్తి భద్రత, రక్షణ పొందవచ్చని డీఎస్పీ పి.వెంకటగిరి అన్నారు. శుక్రవారం పోలీసుల సూచనలతో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా హౌజింగ్‌బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన 9సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాఘవేంద్ర, ఎస్ఐ సుధీర్‌కుమార్, కాలనీ వాసులు వెంకటరమణ, మంద సైదులు, గుప్త, దశరథరామయ్య, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, వేణుగోపాలరావు, అశోక్, శ్రీనివాస్, రామారావు ఉన్నారు.

బీఎల్ఆర్‌ను అవమానించడం తగదు

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి పార్టీ మారి కాంగ్రెస్ నాయకులను విమర్శించడమేంటన్నారు. మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో పుట్టల శ్రీను, పల్లా వెంకటయ్య, గంజి శ్రీను, ఎస్‌కె.గౌస్, నాగవెల్లి మధు, పుట్టల పెద్దవెంకన్న, గిరి, క్రాంతి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

హాలియా : పట్టణంలో గంగమ్మ దేవత నూతన ఆలయ నిర్మాణానికి యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ, వినాయక, నవగ్రహ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గంగమ్మ దేవత యాదవుల ఇలవేల్పు అన్నారు. కార్యక్రమంలో కడారి అంజయ్యయాదవ్, కట్టెబోయిన గురువయ్య, స్థానిక కౌన్సిలర్ గౌనీ సుధారాణి రాజారమేష్, కాకునూరి నారాయణగౌడ్, రావుల శ్రీనివాస్, రావుల రాంబాబు, కుంటిగొర్ల శ్రీనివాస్, సర్వయ్య, సత్తయ్య, వెంకటేశ్వర్లు, బాలరాజు, గోవింద్‌యాదవ్, శ్రీనివాస్, రామచంద్రు, కొండల్, నర్సిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి ఉన్నారు.